సాక్షి

అనువాదంలో భావం తప్పనిసరి



వెన్నా వల్లభరావుకి సత్కారం

నగరంపాలెం: సాహిత్యంలో ఒక భాష నుంచి మరో భాషలోకి అనువదించే సమయంలో భావం తప్పనిసరిగా రావాలని జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ అన్నారు. బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై గురువారం ఆచార్య గంగప్ప స్మారక పురస్కార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ అనువాదమనేది చాలా కష్టమని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ పురస్కార గ్రహీత వెన్నా వల్లభరావు ఆకాశవాణిలో యాభై నాటికలు, నాటకాలు ప్రదర్శించారని తెలిపారు. నల్లనివాడు అనే రేడియో నాటకానికి జాతీయ అవార్డు లభించిందని పేర్కొన్నారు. డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ త్రిపురనేని రామస్వామి, పింగళి వెంకయ్యల జీవితాలను వల్లభరావు తెలుగు, హిందీలో రాశారని తెలిపారు. అనంతరం పురస్కార గ్రహీత వెన్నా వల్లభరావుని సత్కరించి, రూ.5వేలు అందించారు. సభలో ఆలయ కమిటీ అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, కందిమళ్ల సాంబశివరావు, వెన్నిశెట్టి సింగారావు, చిట్టినేని శివకోటేశ్వరరావు, అశోక్‌రెడ్డి, షేక్ మస్తాన్, ఎస్.మురళి, సుబ్రహ్మణ్యం, సుష్మా, ఆచార్యులు ఎన్.వి. కృష్ణారావు పాల్గొన్నారు.

14/11/2025 | Guntur East | Page : 9
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
గుంటూరు

శుక్రవారం నవంబరు 14, 2025

అనువాదం అంత సులభం కాదు



వెన్నా వల్లభరావును సత్కరిస్తున్న జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ తదితరులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఒక భాష నుంచి మరో భాషలోకి అనువాదం చెయ్యడం అంత సులువైనది కాదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ అన్నారు. బృందావన గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో గురువారం రాత్రి ఆచార్య ఎస్. గంగప్ప సాహితీ పురస్కార సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రెండు భాషల సంస్కృతీ సంప్రదాయాలు, ఆ భాషలకు సంబంధించిన సామెతలు, జాతీయాలు, మాండలికాలు అనువాదకుడికి తెలిసుండాలన్నారు. అప్పుడే అనువాదం చక్కగా ఉంటుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ పురస్కార గ్రహీత వెన్నా వల్లభరావు ఆకాశవాణి కోసం 50 నాటికలు, నాటకాలు రచించారన్నారు. నల్లనివాడు అనే రేడియో నాటకానికి జాతీయ అవార్డు అందుకున్నారన్నారు. సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ వల్లభరావు కేంద్రసాహిత్య అకాడమీ అనువాద పురస్కారం పొందారన్నారు. త్రిపురనేని రామస్వామి, పింగళి వెంకయ్యల జీవితాలను తెలుగులో, హిందీలో రాశారన్నారు. అనంతరం ఆచార్య గంగప్ప సాహితీ పురస్కారాన్ని వెన్నా వల్లభరావుకు జస్టిస్ రామకృష్ణప్రసాద్ అందజేసి సత్కరించారు. సభలో ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య, కందిమళ్ల సాంబశివరావు, వెన్నిశెట్టి సింగారావు, చిట్టినేని శివకోటేశ్వరరావు, అశోక్‌రెడ్డి, షేక్ మస్తాన్, ఎస్.మురళి, సుబ్రహ్మణ్యం, సుష్మ, ప్రొఫెసర్ ఎన్వీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ABN
ఆంధ్రజ్యోతి

అనువాదం క్లిష్టమైన ప్రక్రియ

- జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాదు



డాక్టర్ వెన్నా వల్లభరావును సత్కరిస్తున్న జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్

గుంటూరు (తూర్పు), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): అనువాదం అనేది చాలా కష్టమైన ప్రక్రియ అని జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాదు అన్నారు. స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో అన్నమయ్య కళావేదికపై గురువారం ఆచార్య గంగప్ప స్మారక పురస్కార సభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రామకృష్ణప్రసాదు మాట్లాడుతూ, సాహిత్యంలో ఒక భాష నుంచి మరొక భాషలోకి అనువదించేటప్పుడు భావం తప్పనిసరిగా రావాలని అన్నారు. ఇతర భాషల్లోని మహత్తర కావ్యాలను అనువదించేందుకు రచయితలు ముందుకు రావాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ, పురస్కార గ్రహీత వెన్నా వల్లభరావు ఆకాశవాణిలో 50 నాటికలు, నాటకాలు ప్రదర్శించారని తెలిపారు. నల్లనివాడు అనే రేడియో నాటకానికి జాతీయ అవార్డు అందుకున్నారన్నారు. డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ, డాక్టర్ వల్లభరావు కేంద్రసాహిత్య అకాడమీ అనువాద పురస్కారం పొందారన్నారు. త్రిపురనేని రామస్వామి, పింగళి వెంకయ్య జీవితాలను తెలుగులోను, హిందీలోను రాశారన్నారు. జస్టిస్ రామకృష్ణప్రసాదు పురస్కర గ్రహీతను ఘనంగా సత్కరించి రూ.5 వేల నగదు అందజేశారు. సభలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య, కందిమళ్ళ సాంబశివరావు, వెన్నిశెట్టి సింగారావు, చిట్టినేని శివకోటేశ్వరరావు, అశోక్‌రెడ్డి, షేక్ మస్తాన్, ఎస్.మురళి, సుబ్రహ్మణ్యం, సుష్మా తదితరులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ ఎన్వీ కృష్ణారావు వందన సమర్పణ చేశారు.